50th Year of Publication స్వర్ణోత్సవ సంవత్సరం

Regd. No H. NL. 18 | పత్రిక 50 పైసలు | శుక్రవారం 17-10-1980

Grams : XEROX
జెరాక్స్ (ఫోటోస్టేట్)
ఫోటో ప్రింటింగ్ సర్వీస్
ఫోన్ : 649
Rtn. డి. సి. హరిబాబు
లాహా థియేటర్ దగ్గర - నెల్లూరు
దస్తావేజులు, మార్కుల జాబితాలు ప్రాంసరీనోట్లు, లైసెన్సులు, ప్లానులు, రేడియో డయాగ్రాములకు కాపీలు తీసియివ్వబడును.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 51 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 42

B. A./B. Com.,
(Final)
1. SSC Pass అయినవారు B.A./ B. Com., కు అర్హులు.
2. ఏ విద్యార్హత లేకున్న B. A.,/ B Com., ఎంట్రన్స్‌కు అర్హులు.
3. 8th Class Pass అయినవారు, Senior Interకు అర్హులు.
వివరములకు మీ అడ్రసు వ్రాసిన కవరుకు 35 పై. స్టాంపులు అంటించి పంపండి.
RAJU TUTORIALS
H. O. Near V. R. College
B. O. Opp. Fish Market,
Nellore - Phone : 1843



# జనార్దనరెడ్డి మినహాయింపబడినట్లే!

19 తేది అనుకొన్న ప్రమాణస్వీకారం 16 తేది జరిగిపోయింది. నవంబరు 1 తేది అని ప్రకటింపబడిన రెండవ జట్టు ప్రమాణ స్వీకారం 19 తేది జరగబో తున్నది. చివరి పట్టం, ఇందిరాగాంధీ పీఠత్యర్థం ఆమె జన్మదినమైన నవంబరు 19 తేది జరగబోతుందేమో!

మొదటి జట్టులో 22 మంది వచ్చారు. అందులో పదిహేనుమంది అ స మ్మ తి మంత్రులు; అంటే చెన్నారెడ్డిమీద తిరగబడిన మంత్రులన్నమాట. వారి 'త్యాగాన్ని' గుర్తించి అంజయ్యగారు వారందరినీ తీసుకోవడం ధర్మంగానే వుంది; కాని ప్రజలు మాత్రం దాన్ని హర్షించడంలేదు. చెన్నారెడ్డి అనుకూలురైన నల్గురికి మంత్రిత్వం ఇవ్వబడింది; అది అంజయ్యగారి వ్యక్తిగత సంబంధ బాంధవ్యాలతోనో, లేక

—కొరవ 6 వ పేజీలో

## పెళ్ళకూరు మంత్రి అయినట్టే!

పెళ్ళకూరు రామచంద్రారెడ్డి మంత్రి అయినట్టే; ఆయన జీవిత ధ్యేయం నెరవేరినట్టే. మంత్రిగా ఆయన 19 తేది ప్రమాణస్వీకారం చేయబోతున్నారని హైదరాబాదు అధికార వార్త.

గ్రామ్స్ : డిగ్నిటీ ఫోన్ : 445, 436

"మైకో" సర్వీసు వారము

తే 20-10-80 ది నుండి 25-10-80 వరకు

మైకో ఫ్యూయల్ పంపు మీ డీజలు ఇంజను యొక్క హృదయము వంటిది. అజాగ్రత్తలవలన దాని సున్నితమైన విడిభాగములు దెబ్బ తినును. అవి మరల మార్చుటకు విపరీతమైన ఖర్చు. దారి మధ్యలో బండి ఆగిపోవుట వంటి నష్టములకు గురికాగలరు.

మైకో ఫ్యూయల్ పంపును సంరక్షించుకొనుటకు, తగు జాగ్రత్తలు సలహాలు యివ్వగలందులకై మైకో కంపెనీలో శిక్షణ పొందిన పని వారలతో పై తేదీలలో-

"సర్వీసు వారము" ను

మేము నిర్వహించబోవుచున్నాము.

పై సర్వీసు వారములో మీ పంపులో మార్చబడు విడిభాగములపై 5% తగ్గింపు, లేబరు చార్జీలపై గూడా 50% తగ్గింపు లభించగలదు. పై సర్వీసు వారములో మా కార్యాలయమునకు విచ్చేసి పై అవకాశములను వినియోగించుకొన ప్రార్థన.

ఇండస్ట్రియల్ ఇంజనీర్స్

BOSCH SERVICE

"మైకో" అధికారపూర్వక విక్రేతలు
16/624, ఆర్. ఆర్. స్ట్రీట్
ట్రంకురోడ్డు - నెల్లూరు

MICO SERVICE

HOTEL NaVayuga

PHONE: 76194.

(AIR CONDITIONED MEALS HOTEL)

OPP. NEW WOODLANDS, MYLAPORE, MADRAS-600004.

Delicious Non-Vegetarian Meals,
With all Non-Vegetarian dishes.




NAVAYUGA-
A SYMBOL OF SATIATION IN SERVICE.

NAVAYUGA-
A NOVELTY IN-TASTE.

# జిల్లాకు మంత్రిత్వాలు ఎన్ని? ఎవరు?

## పరుగులో ఐదుగురున్నారు; అదృష్టం ఎవరిదో!

ఈసారి జిల్లాకు మంత్రిత్వాలు ఒకటా? రెండా? ఒకటైతే ఎవరు? రెండైతే ఎవరెవరు? –జిల్లాలో ఇప్పుడు ఎవరి నోట విన్నా ఇవే ప్రశ్నలు: ఇదే కాలక్షేపం! కాని పరిస్థితులను, అవకాశాలను సమీక్షించడం తప్ప, సూటిగా వీటికి సమాధానాలు చెప్పగలవారెవరూ లేరు. ఈరోజు (బుధవారం) అడిగితే ఇహ కా ముఖ్యమంత్రి అంజయ్యగారుకూడా చెప్పలేరనుకుంటాము!

మంత్రిత్వం పరుగులో ఐదుమంది వున్నారు. అంటే ప్రయత్నించుకుంటున్నవారు ఐదుమంది అన్నమాట. జనార్దనరెడ్డి, ఆనం సంజీవరెడ్డి, పెళ్ళకూరు రామచంద్రారెడ్డి, నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జి. సుందరరామయ్య– వీళ్ళు ఆ ప్రయత్నికులు. వీళ్ళలో ఎవరికి వస్తుందని చెప్పగలం? ఎవరికి రాదని చెప్పగలం?

మామూలు పరిస్థితుల్లో అయితే కళ్ళుమూసుకొని చెప్పివుండగలం– జనార్దనరెడ్డి అని, జిల్లాకు ఒక్కటేను అని! పరిస్థితులు, వాతావరణం గ్రుడ్డిగా చెప్పదగినట్లుగా లేవు.

★ జనార్దనరెడ్డి అంటే ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రి అని అనిపించుకున్నవాడు, ఆరుపాళ్ళు సంపాదించుకున్నవాడు. చెన్నారెడ్డి తర్వాత నాయకత్వం సహజంగా జనార్దనరెడ్డిదేనని సర్వత్రా ఖ్యాతిగన్నవారు. కేవలం తన శక్తితో, తనయుక్తితో, తన ప్రతిభతో, అనితరసాధ్యమైన చురుకు చొరవలతో, ఎదుటివారిని ఆకర్షించగల మురిపించగల మెప్పించగల వ్యవహారసంపదతో తన భవిష్యత్తును, తన వున్నతిని తానే నిర్మించు



కొని అనతికాలంలో తారాజువ్వవలె ఆకాశానికి ఎదిగినవ్యక్తి. రాష్ట్రంలో, ముఖ్యంగా జిల్లాలో తనమాటను శాసనంగా చెలాయించుకోగలిగినవ్యక్తి. కొందరికి పదవి పెద్దదవుతుంది; కాని తనకు పదవి చిన్నదనిపించుకున్న శేముషీపరుడు జనార్దనరెడ్డి.

అటువంటి జనార్దనరెడ్డి విషయంలో ఈనాడు, అప్పరాల్ రెండున్నర సంవత్సరాల అతి స్వల్ప వ్యవధిలోనే, ఉపముఖ్యమంత్రిత్వం పోగొట్టుకున్నాడు. అసలు సాదా మంత్రి అయినా అవుతాడా లేదా అన్న సందేహం అలముకున్నదంటే, దురదృష్టం గాక మరేమనాలి? ఆ స్థితికి ఎవరిని నిందించాలి? మంత్రివర్గ నిర్మాణంలో పలుకుబడిగలవారందరికీ అతనంటే అయిష్టం, అయిష్టమేకాదు, విరోధభావం. ముఖ్యమంత్రి అంజయ్య, పి.వి., శివశంకర్.... వీళ్ళంతా ఆయనకు మంత్రిత్వం ఇవ్వకూడదనే తీవ్రమైన ధోరణిలో వున్నారని హైదరాబాదు వర్తమానం. ఇక వీళ్ళకు అసాధ్యమైన శక్తి పలుకుబడితో జనార్దనరెడ్డి మంత్రిగా కొనసాగాలి. అంటే ఇందిరాగాంధీ పట్టుదలగా ముఖ్యమంత్రికి ఆదేశిస్తే జనార్దనరెడ్డికి అవకాశమన్నమాట. ఆ పరిస్థితి ఇప్పుడుందా అనేది రాజకీయవాదుల సందేహం, ఆమెమీద జనార్దనరెడ్డి ప్రభావం, పలుకుబడి పూర్వంవలె వున్నాయాఅనేది సంశయం. ముఖ్యమంత్రిత్వం విషయంలో ఆ సందేహం నిరాధారమని రుజువు కాలేదు; లేవనేది నిజమే కాబోలనిపించింది. కాని ముఖ్యమంత్రిత్వం వేరు, మామూలు


—కొరవ 8వ పేజీలో











హోటల్ అనురాగ్

వి. ఆర్. కాలేజి ఎదురుగా, నెల్లూరు-3

✳

చతుర్థ సంవత్సరంలో
అడుగిడుతున్న ఆనందతరుణంలో
అందరికీ మా వందనాలు

★

'77 అక్టోబరు 10 తేది ప్రారంభమై
సగర్వంగా చతుర్థవత్సరంలో ప్రవేశిస్తున్న
శుభవేళ–
మీ ఆశీస్సులాకాంక్షిస్తూ

–హోటల్ అనురాగ్ బృందం.

★

నెల్లూరు వస్తున్నారా–
విడిదికి వేరే ఆలోచనెందుకు
'అనురాగ్'లో విశ్రమించండి,
అనురాగపూరిత ఆతిథ్యమందుకోండి.

"పర్వతరెడ్డి రామచంద్రరెడ్డిగారి అస్తమయంలో ఆంధ్ర కళాకాశం నుండి తేజస్వంతమైన ఒక నక్షత్రం రాలి క్రిందపడిపోయింది.... రెడ్డిగారి గాత్రం విరళైనది. శృతిపేయంగా వుండేది వారి పాట శ్రోతల హృదయాలను తాకేది వారి మూర్తి గంభీరంగా ఉండేది. వారి అభినయం భావద్యోతకమై ప్రస్ఫుటంగా వుండేది. పీటన్నిటికీ మించినది. విశాలమైన అకలంకమైన వారి హృదయం మహరాజులకు వుండదగిన హృదయం మా రెడ్డిగారి హృదయం.... కబీరు పాత్ర ధరించి వారు రంగం మీద నిలిస్తే. రామదాసు పాత్రను నటిస్తున్నట్లునేనెప్పుడూ భావించలేదు మెల్లగానే చెవిలోవారు "తారక మంత్రం" ఊదినప్పుడు ఆదేదో అలౌకికమైన దివ్యమైన నిరతిశమానం అనుభవించేవాణ్ణి. వారి (కబీరు) పాదాల మీద సాష్టాంగా పడ్డప్పుడు నా తనువు పూతమైందనీ, నా జన్మ ధన్యమైందనీ భావించేవాణ్ణి"

—బళ్లారి రాఘవ

(1937 జూలై 23 'జమీన్‌రైతు' నుండి)

అర్ధ శతాబ్ది క్రితం ఆంధ్ర నాటక రంగ స్థలం మీద అఖండ జ్యోతిగా వెలిగి, అసాధారణ ఖ్యాతి నార్జించి, కబీరు పాత్ర పోషణలో తనకు తానే సాటి అని ప్రశంసలు పొందిన మహానటుడు, పూర్ణ పురుషుడు, ఉదార ఉదాత్తాశయుడు



కీర్తిశేషులు

# పర్వతరెడ్డి రామచంద్రారెడ్డిగారి

# • శత జయంతి •

సందర్భంగా ఆయన పవిత్రాత్మకు
ఇదే మా భక్త్యంజలి



"నెల్లూరుకు పదిపదేను మైళ్ళ దూరంలో ఉండే అల్లూరులో కృష్ణ విలాస సభను కూడా ఈ సందర్భంలో చెప్పకతప్పదు. దీన్ని మ. రా. రా. శ్రీ పర్వతరెడ్డి రామచంద్రారెడ్డిగారు స్థాపించారు. మ, రా. రాజశ్రీ కె. వె కటరమణారెడ్డిగారు దీనికి కార్యదర్శులుగా పనిచేస్తూ వుంటారు. వీరాడే రామదాసు నాటకం ముఖ్యంగా చూడాల్సి ఉంటుంది, అందులో శ్రీ రామచంద్రారెడ్డిగారే కబీరు పాత్రను ధరిస్తారు. ఆ పాత్రకు తగిన అంగ సౌష్టవం, ఆధ్యాత్మిక వాఙ్మాధుర్యం, హిందీ భాషా పాండిత్యం, సంగీత ప్రవేశం, ఉచితభినయం, వీరియందు మూర్తీభవించాయి. శ్రీయుత లచ్చారెడ్డిగారి చిల్లర వేషాల్యూ, ప్రన గాయా సహా ముద్దుగ వుంటాయి. ఇంకెందుకు? రామదాసు నాటకంలో వేషాలన్నీ మా బాగా కుదిరాయి ప్రదర్శన అంతా బరే కట్టుగా నడుస్తుంది. ఇది వీరి సొమ్ము. ఇంకా అభినయు మనుండీ అనేక నాటకాల! వాన్ని నే చూడలేదు.

—ఆంధ్ర నట ప్రకాశిక (1930)

* మా తండ్రి స్వర్గీయ పర్వతరెడ్డి రామచంద్రారెడ్డిగారి శత జయంతి సందర్భంగా. వారి జీవితం, నాటక రంగం మీద ఆయన సాధించిన విజయాలు, గడించిన ఖ్యాతిని గూర్చి విపులంగా వ్రాసిన "జమీన్‌రైతు"కు
* శత జయంతి సభ ఏర్పాటుచేసి, సంస్మరణ జరిపిన నెల్లూరు రోటరీ క్లబ్‌కు మా ధన్యవాదాలు !

—పర్వతరెడ్డి రామచంద్రారెడ్డిగారి
కుటుంబ సభ్యులు.

## జిల్లావార్తలు

(10వ పేజి కొరవ)

మామూలు ఇవ్వటంలేదు. రూల్ లోటంచిని తీసుకొన్నట్లు చెప్పుకుంటున్నారట.

దసరా మామూళ్ళు ఇప్పటికయినా పుచ్చుకుంటారని, తీసుకొనేవారి దరాయింపుగా వారిదోయిండా. ఇవి. ధార్మిక శేల మామూళ్ళ మొదలపెడితే, వార్ధక్యం గురించి వేరే చెప్పాలా?

### పిడవలూరు ఆస్పత్రి దుస్థితి

పిడవలూరు ప్రభుత్వ ఆస్పత్రి దుస్థితి గురించి, సంతకంలేని జాబొకటి వచ్చింది. ఇక్కడ ఇద్దరు డక్టర్లు, నర్సులు వుండాల్సింది–ఒక్కొక్కరే వుంటున్నారు; ఆ ఒక్క డాక్టర్ కూడా వేళకురారు, రోడ్డు; తగిన సమయానికి డాక్టర్ లేనందువల్ల మొన్న ఇద్దరు పిల్లలు కలరాతోకి చనిపోయారు; డాక్టరు వుంటే వారు బ్రతికి వుండేవారు....ఇట్లా సాగిపోయింది జాబు. డి.ఎం.ఒ. ఒకసారి విచారించడం మంచిది.

### మోపూరు సహకార సంఘం

వెంకటగిరి తాలూకా మోపూరు, ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం పాలకవర్గం ఇటీవలే ఎన్నికైంది. అధ్యక్షులుగా శ్రీ నల్లి శ్రీనివాసులురెడ్డి, సభ్యులుగా శ్రీ అలిమిలి రామకృష్ణారెడ్డి, శ్రీ పి. మునిరత్నం ఎన్నికయ్యారు. వీరు, శ్రీ పావిలేటి వెంకటస్వామిరెడ్డి వర్గీయులట. రాజాగారి వర్గం ఓడిపోయిందట.

ఈ సంఘం ఇదివరకటి పాలకవర్గం రెండు లక్షలు దిగమింగిందట: అందుకని సూపర్ సీడ్ చేసి, క్రొత్తకార్యవర్గం ఎన్నిక [illegible].

*

## మేము–మీరు

(3 వ పేజి కొరవ)

మహిళలున్న కళాశాలంటువస్తే, ఏ కదంబా లేని స్థితి కానవస్తుంది. మగ కాలేజి ఎన్నికలు ఒక జాతరైతే, ఆడకాలేజీ ఎన్నికలు ఒక ఫ్యాషన్ పెరేడ్.

ఇట్టి తరుణంలో, ఈ యువతి వేసిన పాలకేక– సినారెలమోజుతో, కలర్ పై వ్యామోహంతో వేసినది కావడానికిలేదు. సోషలిజం, అభ్యుదయం పేరిట స్వార్థం నెరవేర్చుకోవడం సామాన్యస్థాయి లోని పురుషులకు సాధ్యమే కాని, విద్యార్థినికలో వున్న విద్యార్థినికి అసాధ్యం

ఎంతో అవగాహన, నిర్దిష్ట ఆశయం, విశ్వాసం, ఆదరణకోసం సంపుర్ణ, సమూలిన సంఘటనలవల్ల ఆవేదన, సామాజికబాధ్యత వున్న గుండెకలిప్పు, భావిజీవితం గురించి రంగుల కలలు కనే వయస్సులో అన్యులకిది సాధ్యంకాదు.

ఇలా నిపుణుని చేరించుకొని బయల్పడిన నిష్కళంకతలు, మరికొన్ని మానుమక్కలను జతచేసి, ఆ మొత్తం అగ్ని గుండంగా గుణాత్మకమార్పుకి సంసిద్ధం కావడానికి– పాత్రికేయుడుగా ఇకపైనా సాగించగలరని ఆశిస్తూ వున్నాను.

మద్రాసు — యడవల్లి హరిప్రసాద్

*


SAVE PETROL

45 Km. per Litre

Rajdoot Alone Gives



Rajdoot DELUXE

CONTACT : PHONES : OFF. 634 RES. 1704

GOLD FIELDS

No. 6, Old Post-office Road, NELLORE-3



విజయదశమి శుభాకాంక్షలతో

వచ్చె! విజయదశమి

తెచ్చె! వినోదలహరి

ఇచ్చె! మురళీకృష్ణ

....మధురరుచి



ఆహార రంగంలో త్రివేణి సంగమం

హోటల్ మురళీకృష్ణ - మురళీకృష్ణ నెం. 2 - మురళీకృష్ణ భవన్

ఫోన్ : 2022 - మద్రాసు బస్టాండు - నెల్లూరు - ఫోన్: 2144


Edited Printed & Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, Thipparajuvari Street, Nellore (A P)